**ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం 2018 – అమెరికన్లు**
**సబీన బెర్మన్, మెక్సికో**
**నాటక రచయిత, పాత్రికేయులు**

మనం ఊహించుకోగలం.

ఒక బృందం గాలిలో నుంచి పక్షులను కిందకి తీసుకురావటానికి చిన్న రాళ్ళను విసురుతోంది, ఆ సమయంలో ఒక పెద్ద జంతువు తెర మీదకి ఉబుకుతుంది , ఇంకా గర్జిస్తుంది- మరియు అదే సమయంలో, ఒక చిన్న మానవుడు ఒక జంతువూ లాగా గర్జిస్తాడు.అప్పుడు, అందరూ ఒక్కసారిగా వెళ్ళిపోతారు...

ఆ జంతువు గర్జన ఒక మానవ మహిళ పలికింది - నేను దానిని ఒక మహిళలాగా ఊహించాలని కోరుకుంటున్నాను- మనం ఎటువంటి జీవిగా ఉన్నామో అలానే ఉండేటట్లు చేస్తుంది అనటానికి ఇదే మూలం. ఈ జీవి మనం ఏది కామో దాన్ని అనుకరించగల సామర్థ్యం కలది. ఈ జీవి ఇంకొకరిని ప్రతిబింబించే సామర్థ్యం కలది.

ఒక్కసారి మనందరం పది లేదా వంద లేదా వెయ్యి ఏళ్ళు ముందుకు తొంగి చూద్దాం. ఈ బృందం మిగతా జీవులను ఎలా అనుకరించాలో నేర్చుకుంది: చిమ్మచీకటిలో , ఒక మంట నుండి వచ్చే మిణుకుమిణుకుమనే వెలుతురులో, నలుగురు మగవారు జంతువులు, ముగ్గురు మహిళలు నది, మగవాళ్ళు మరియు ఆడవాళ్లు పక్షులు, భయంకరమయిన కోతులు, చెట్లు,మబ్బులు: బృందం ఉదయపు వేటను ప్రతిబింబిస్తోంది, ఆ విధంగా వారి యొక్క రంగస్థల కానుకతో గతాన్ని సంధిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యంగా: ఈ జాతి అప్పుడు చేయగల కార్యాచరణను కనిపెడుతూ, ఆ జాతికి విరోధైన ఆ భయాన్ని జయించటానికి సాధ్యమైన మార్గాలను అన్వేషిస్తోంది.

అరుపులు, ఈలలు, గుసగుసలు, మన తొలి రంగస్థల ధ్వనులు – మాటల భాష అవుతాయి. మాట్లాడే భాష రాసే భాష అవుతుంది. మరొక మార్గంలో, నాటకం సంప్రదాయం అవుతుంది ఆ తరువాత, చలనచిత్రం.

కాని ఈ తరువాతి రూపాలతో పాటు,ఈ తరువాతి రూపాలలోని ఒక్కొక్క దానిమూలంలో, రంగస్థలం ఎప్పటికీ ఉంటూనే ఉంటుంది. అత్యంత సులభమైన చిత్రణా రూపం. జీవితాన్ని ప్రతిబింబించగల ఒకే ఒక్క రూపం.

నాటకం: యెంత సహజంగా వుంటే, అంత ఎక్కువగా ఇంకొకరిని ప్రతింబింబించగలిగే అత్యంత అద్భుతమైన మనవ నైపుణ్యానికి దగ్గర చేస్తుంది.

ఇవాళ, ప్రపంచంలోని అన్ని రంగస్థలాల్లో మనం అటువంటి అద్భుతమైన మనవ నైపుణ్యం కలిగిన ప్రదర్శన సంబరాలు జరుపుకుంటున్నాము. ప్రతిబింబించేందుకు మరియు, అలా మన గతాన్ని సంధిస్తూ- ఈ బృందానికి స్వాతంత్ర్యంను, ఆనందమును తీసుకురాగల సాధ్యసక్యమైన మార్గాలను కనిపెడుతున్నాం.

మానవ తెగ చేత ఇవాళ తప్పకుండా జయించబడాల్సిన ప్రముఖ అంశాలు ఏమిటి? దానిసమకాలిన విరోధులు ఎవరు? ఏద్వైతే నాటకం వినోదాన్ని మించి ఉండాలనుకుంటుందో, అది ఎలా ఉండాలని ఆకాక్షిస్తోంది?

నాకు మాత్రం, అన్నిటిలోకి అతి పెద్ద సమస్య ఏమిటంటే మనుష్యుల హ్రిదయలను విడతీయటం. మనం అందరినీ అర్థం చేసుకునే సామర్ధ్యాన్ని; మన సాటి మనుష్యుల పట్ల ఇంకా మన సాటి మానవేతర జీవన రూపాలతో దయ అనేవి కోల్పోవటం

ఏమిటీ వైరుధ్యము? ఈ రోజు మనవతవాదం యొక్క చివరి అంచుల మీద – ఈనాటి యుగంలో-ఈ కాలం ఎక్కడ మానవులు సహజ శక్తిగా ఉన్నారో అదే గ్రహాన్ని మరింతగా మార్చింది. ఇంకా అలా చేస్తూనే ఉంటుంది- రంగస్థలం యొక్క ఉద్దేశ్యం- నా దృష్టిలో- వెనుక గుహ దగ్గర నాటకం ప్రదర్శించినప్పుడు ఒక బృందం ఎందుకని కలిసారో దానికి వ్యతిరేకం: ఈ రోజు, మనం సహజ ప్రపంచంతో మనకున్న సంబంధాలను రక్షించుకోవాలి.

సాహిత్యం , చలనచిత్రం కంటే ఎక్కువగా, నాటకం- ఏద్వైతే మనుష్యుల సమక్షములో మనుష్యుల ఉండాలని శాసిస్తుందో –అది మనల్ని నిబంధనలు, పరికల్పనల నుండి రక్షించేందుకు అద్భుతంగా సరిపోతుంది.

మనం రంగస్థలం నుండి నిరుపయోగాకరమైన వాదనలను త్యజిద్ధాం. దాన్ని నిర్మాణాత్మకంగా ఉంచుదాము. ఎందుకంటే అది యెంత సహజంగా ఉంటే, అంత సరిగ్గా మనకి తిరస్కరించలేని ఒకే విషయాన్నీ మనకి గుర్తు చేస్తుంది : అది మనం ఉన్నాము, మనం కాలంలో ఉండగా;మనం మాత్రమే మాంసం ఎముకలతో ఉండగా, మన గుండెలలో కొట్టుకుంటున్న చప్పుళ్ళతో ఉన్నాము; అలా మనం ఇక్కడ ఇప్పుడు ఉన్నాము, ఇంకెక్కడా లేము.

నాటకం కలకాలం నిలిచి ఉండాలి. చాల పురాతనమైన కళ. వర్తమానంలో ఉంచగల కళ. చాలా అద్భుతమైన కళ. నాటకం కలకాలం జీవించి ఉండాలి.

**Translation into TELUGU: Dr.P.V.RADHIKA, VIJAYAWADA, Andhra Pradesh.**
**Mobile No: 9849449735.**